సినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూన్ 12, 2025 | సంపుటి - 20 | సంచిక 152 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

గాయని మంగ్లీపై కేసు నమోదు

రంగారెడ్డి : సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళ వారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. 2లో

పరిశ్రమలు రాకుండా 'బీఆర్ఎస్' కుతంత్రాలు

ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ : తెలంగాణాలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి దొరకకుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచనగా కనిపిస్తోందని బుధవారం నాడు ఆయన ఒక ప్రకటనలో దుయ్య బట్టారు. ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోకి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ప్రైవేటు సెక్టారులో లక్షన్నర ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గులాబీ పార్టీ కలవర పడుతోందని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆటంకాలు సృష్టిస్తూ రైతులను రెచ్చగొడ్తోందని శ్రీధర్ బాబు అన్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగాలు చూస్తూ ఊరుకోవని ఆయన హెచ్చ రించారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యం స్థానంగా మార్చించదని ఆయన తెలిపారు. గతంలో నైపుణ్యం ఉన్న కార్మికుల కొరత వల్ల పరిశ్రమలు రావడానికి వెనకాడేవి. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో చదువులకు, ఇండస్ట్రీకి మధ్య ఉన్న నైపుణ్యాలకు సంబంధించిన గ్యాపును పూరిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతి నిరుద్యోగి ఏదో ఒక స్కిల్ లో శిక్షణ పొందేలా ప్రభుత్వం జిల్లాల స్థాయిలో మిగతా 2లో

కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ సీఎం కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

హైదరాబాద్ : బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు– కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. మిగతా 2లో

విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి

యశోదాలో పల్లాకు కెసిఆర్ పరామర్శ

హైదరాబాద్ : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. 2

కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత

హైదరాబాద్ : తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. 2లో



దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

అధికార వర్గాల సమాచారం

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగి పోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరిగిపోయాయి.

సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమం లో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసు కుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహ ణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. మిగతా 2లో

కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం

కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు

ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ములుగు : కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. మిగతా 2లో

కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

హైదరాబాద్ : కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సంద ర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. 2లో

తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే

కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్టానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు.

న్యూఢిల్లీ : హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతా నన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు 2లో

సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

- నేటినుంచి తల్లికి వందనం అమలుకు శ్రీకారం
- 67 లక్షల మందికి తల్లికి వందనం కింద నగదు జమ
- సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి : తల్లులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మిగతా 2లో

రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

- మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు
- రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్

ఇండోర్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్ అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని 2లో

మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

ఈ క్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

కెసిఆర్ నిబద్ధ రాజకీయనేత

ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే

మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

గిరిజన జాతి మరింత జాగృతం కావాలి

గిరిజన పుస్తకావిష్కరణలో కోదండరామ్

హైదరాబాద్ : గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయమన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఆర్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు

విజయవాడ : సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులకు మధ్యంతర బెయిల్ లభించింది. అనారోగ్యం కారణంగా ఆయనకు 14 రోజుల బెయిల్ మంజూరు చేసింది. పీఎస్ఆర్ ఆంజనేయులు అనారోగ్యానికి సంబంధించిన మెడికల్ రిపోర్టులను ఆయన కుటుంబ సభ్యులు కోర్టుకు అందజేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనం కేసులో అవకతవకల వ్యవహారంలో ఆయన అరెస్టయిన సంగతి తెలిసిందే. హై బీపీతోపాటు గుండెకు సంబంధించిన సమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు ఆంజనేయులను హైదరాబాద్ తరలించనున్నారు. అయితే ప్రస్తుతం విజయవాడ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో పీఎస్ఆర్ ఆంజనేయులు చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ఆరోగ్యం దృష్ట్యా హైదరాబాద్‌కు తరలించనున్నారు.

కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లొకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

పరిశ్రమలు రాకుండా 'బీఆర్ఎస్' కుతంత్రాలు

నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. "మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏనాడూ పరిశ్రమలను, అభివృద్ధి కార్యక్రమాలను వ్యతిరేకించలేదు. రాష్ట్రాభివృద్ధి జరగాలని కోరుకున్నాం. అప్పటి ఒప్పందాలకు అభ్యంతరాలు చెప్పకుండా పెద్ద మనసుతో కొనసాగిస్తున్నాం. రోజు రోజుకు ఉనికి కోల్పోతున్న బీఆరెస్ ప్రజల దృష్టిని మళ్లించేందుకు రైతులను రెచ్చగొడ్తోంది. 2025-26 నాటికి పెట్రోలులో 20 శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఇథనాల్ పరిశ్రమల అనుమతులకు సంబంధించి విధివిధానాలు జారీ చేసింది. జోగుళాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ కూడా కేంద్ర నిర్ణయం మేరకు ఏర్పాటవుతోంది. దానికి అనుమతులు కూడా కేంద్రం ఇచ్చినవే. భూములు పరిశ్రమ వారే సొంతంగా కొనుక్కునారు. నిర్మాణం పూర్తయి ఉత్పత్తి ప్రారంభమైతే స్థానిక యువతకు ఉద్యోగాలు దొరికి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పారిశ్రామిక ప్రగతికి ఆటంకాలు కల్పించుకుంటూ పోతే ఆ పార్టీని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. విధ్వంస కార్యక్రమాలతో ఏపార్టీ మనుగడ సాగించలేదు. గత ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తే తప్ప ప్రజా మద్ధతు దొరకదు".

దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12న తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే నిధులు విడుదల కానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ మేరకు సీఎం చంద్రబాబు.. తల్లికి వందనంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు వారి ఖాతాల్లో జమ చేయనుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.. విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. కాగా, సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలుపై నిర్ణయం తీసుకుంది..

విచారణ అనంతరం నేరుగా ఆస్పత్రికి

భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు. కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుశా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

"స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ 'గా తెలంగాణ

సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో యువతకు శిక్షణ

2030 నాటికి 10వేల మందికి ఇచ్చేందుకు స్ప్రింగ్ సెమీ కండక్టర్స్ అంగీకారం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్ : "స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ 'గా తెలంగాణను మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్న యూకేకు చెందిన సెమీ కండక్టర్ దిగ్గజ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులతో ఆయన బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భేటీ అయ్యారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా వివరించారు. 'సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో దిగ్గజ సంస్థగా ఉన్న ఆర్మ్ హోల్డింగ్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యయ్యేందుకు ముందుకొచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. పరిశ్రమ ఏర్పాటులో అన్ని రకాలుగా అండగా ఉంటాం' అని హామీ ఇచ్చారు. 'మాకున్న పెద్ద ఆస్తి యువత. వారిలో ప్రతిభకు కొదువ లేదు. కొంచెం సానబెడితే మెరికల్లా తయారవుతారు. పరిశ్రమలకు అవసరమైన రెడిమేడ్ మానవ వనరులను అందించే బాధ్యతను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా మా ప్రభుత్వం తీసుకుంది' అని వివరించారు. 'సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో ఉన్న డిమాండ్ కు అనుగుణంగా తెలంగాణ యువతను తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలన్నది మా ఆకాంక్ష. 10వేల మంది యువత శిక్షణనిచ్చే బాధ్యతను తీసుకోవాలి' అని సమావేశానికి హాజరైన మలేషియాకు చెందిన దిగ్గజ సంస్థ "స్ప్రింగ్ సెమీ కండక్టర్స్(%ూజుాతీఱఅస్త్ర రావఎఱ జశీఅఎబష్శీతీం%) సీఈవో కెన్ కూను కోరారు. 'తెలంగాణను స్కిల్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. మా వంతుగా ఇక్కడి యువతను సెమీ కండక్టర్ల తయారీ, డిజైనింగ్ లో అత్యుత్తమ మానవ వనరులుగా తీర్చి దిద్దేలా ప్రత్యేక కరిక్యులమ్ ను రూపొందిస్తాం. విద్యా సంస్థల సహకారంతో ఆరు నెలలు ఇక్కడ శిక్షణ... మిగిలిన కాలం తైవాన్, దక్షిణ కొరియా, జపాన్ తదితర దేశాల్లో ఇంటర్న్ షిప్ చేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. టీ కన్సల్ట్ సహకారంతో 2030 నాటికి 10వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తాం' అని కెన్ కూ... మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. సానుకూలంగా స్పందించిన కెన్ కూ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీ కన్సల్ట్ ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా, వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్ మలేషియా విభాగం ప్రెసిడెంట్ మారుతీ, ఇతర ప్రతినిధులు మహేష్ నటరాజ్, వాకిటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యూపిఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియాకథనాలు

తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ : యూపీఐ లావాదేవీల పై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీల ను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

అక్రమ మైనింగ్ కేసులో గాలి జనార్ధనరెడ్డికి ఊరట

నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

హైదరాబాద్ : ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

రానున్న ఐదురోజులు భారీ వర్షాలు

విశాఖపట్నం : పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా తీరాన్ని ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అలాగే రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. వీటి ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న 24 గంటల్లో ఒక మోస్తరు వర్షాలతోపాటు ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. అలాగే బాపట్ల, కృష్ణ, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అయితే కృష్ణాజిల్లాలోని గుడివాడ పట్టణంలో బుధవారం అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే –కై-కలూరు, మచిలీపట్నం 7, ఏలూరు 6, నూజివీడు, భీమడోలు, రేపల్లెలో 5 సెంటీ-మీటర్లు, లేపాక్షిలో 4 సెంటీ-మీటర్లు వర్షపాతం నమోదైనట్లు పేర్కొంది.

కాళేశ్వరంపై ఎందుకీ దోబూచులాట

ఓపెన్ కోర్టును ఎందుకు వద్దన్నారో చెప్పాలి

చైనాలో అయితే వెంటనే ఉరితీసేవారు

ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ : మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇప్పటి వరకు విచారణకు వచ్చిన అందరూ కమిషన్ ముందు ఓపెన్ కోర్టులో సమాధానాలు చెప్పారని... కేసీఆర్ కమిషన్ ముందు ఎందుకు వన్ టు- వన్ అడిగారో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ప్రభుత్వానికి కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణను అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 48 లక్షలు ఎకరాలకు నీళ్లు అందించినట్టు వారు చేబితే సమర్థించే వాళ్ళమన్నారు. కమిషన్ ముందు వన్ టూ వన్ మాత్రమే సమాధానం చెప్తానని కేసీఆర్ ఎందుకు అన్నారని.. వన్ టూ వన్ మాట్లాడాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కేటీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు చైనాలో కట్టి ఉంటే ఉన్నతమైన అవార్డు వచ్చేదని కేటీఆర్ అంటున్నారని.. చైనాలో ఇలాంటి ప్రాజెక్టు కేసీఆర్ కట్టి ఉంటే ఈరోజు ఆయన్ను ఉరి తీసేవారని వ్యాఖ్యలు చేశారు. రూ. 30 వేల కోట్లు అయ్యే ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. చైనాలో ఇలాంటి కమిటీ వేస్తే రెండు రోజుల్లో కేసీఆర్‌ను ఉరి వేసేవారన్నారు. కేసీఆర్‌కు ఏ దేశంలో అత్యున్నత అవార్డు ఇస్తారో చెప్పాలన్నారు. ఇకపోతే ఐకేపీ సెంటర్లో గతంలో కంటే ఈసారి వడ్లు ఎక్కువగా కొనుగోలు చేశామన్నారు. కేసీఆర్ హయాంలో ఎప్పుడు సన్న బియ్యం తినిపించలేదన్నారు. అధికారం కోల్పోయిన బాధ బీఆర్ఎస్ నేతల్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'మీ ఇంట్లో మీ మీరు పంచాయతీలు పెట్టు-కున్నట్టు- డ్రామా' చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులు, రాష్ట్రంలో సన్న బియ్యం, భూ భారతి వంటి బ్రహ్మాండమైన పథకాలు వచ్చాయన్నారు. ప్రజలను డైవర్షన్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పరిపాలించి కట్టిన ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు. నిజాం సాగర్, కడియం ప్రాజెక్ట్, లోయర్ మానేరు, సింగూర్ డ్యాం కాంగ్రెస్ హయాంలో కట్టాం ఎక్కడ కూలిపోలేదని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయిందన్నారు. కక్షయ సాధింపుల కోసం ఈ కమిషన్‌ను తీసుకురాలేదన్నారు. కేసీఆర్‌కు అత్యున్నత పదవి కావాలని అనుకుంటే కమిషన్లకు కక్కుర్తి పడకుండా ఉండాల్సిందని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిట్టడం తప్ప కేటీఆర్ చేసింది ఏమీ లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు

పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

నల్గొండ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం

కాళేశ్వరం గొప్పలు చెప్పన కెసిఆర్ అందుకు బాధ్యులు

చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్ : కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురించి అడిగి ఉంటే ఈటల చెప్పే వారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు

ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు

మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్

ములుగు : కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

పొదిలి ఘటనపై మంత్రి లోకేశ్ హెచ్చరిక

అమరావతి : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యచేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

కారును ఢీకొన్న బస్సు

ముగ్గురు వ్యక్తుల మృతి

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

ఎసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు

హైదరాబాద్ : నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.వీటి విలువ కోట్లల్లో ఉంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ప్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

సంపాదకీయం

బడిగంటలు మోగే వేళ.. సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పద్దాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ద పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్దితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు



బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా

కరీంనగర్ : స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మారం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్ని కల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారు తున్నాయి. పార్లమెంటు ఎన్నికలలో కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలో బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలో గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్దిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

ఆందోళనలో తల్లిదండ్రులు

నిజామాబాద్ : జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి. ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడు తున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపా రులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉన్నారు.

ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంధాలయాలు

అందుబాటులో కానరాని పుస్తకాలు

ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే

విజయవాడ : రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు సెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంధాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

నేర్పరితనం ఉంటేనే రాణింపు!

తిరుమల : జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించు కుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకు తాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.



ఆధ్యాత్మికం

జూన్ 18న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి ప్రతినిధి : జల్లాలోని నిరుద్యోగ యువకులకు వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 18న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థలో 60 ఈవి సర్వీస్ టెక్నిషియన్, ఆటోమేటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి , ఐటిఐ/ డిప్లమా, డీగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-30 లోపు ఉండాలని, వీరికి వేతనం 12 నుంచి 15 వేల రూపాయల మధ్య ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జూన్ 18 ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7729992061, 924626743నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ప్రకటనలో తెలిపారు.

స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలి

- జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు

పెద్దపల్లి ప్రతినిధి : స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి పి.రంగా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 12 నుంచి పాఠశాలలు ఇతర విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల యాజమాన్యులు తమ యొక్క స్కూల్ బస్సులు ఇతర వాహనాల ఫిట్నెస్ (వాహన సామర్థ్య పరీక్ష) రెన్యువల్ చేసుకోవాలని అన్నారు.ప్రతి స్కూల్ బస్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35 కు అనుగుణంగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో అపరాధ రుసుము రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి ప్రకటనలో తెలిపారు.

బడిబాటలో యువశక్తి యూత్ యువకులు

- చదివిన పాఠశాలలను బలోపేతం కోసం నడుం కట్టిన యువత

ధర్మారం, జూన్ 11 : తాము చదివిన పాఠశాల అభివృద్ధికి సంకల్పించు కొన్నారు. పత్తిపాక గ్రామ యువకులు. మేము సైతం బడిబాటలో అంటూ కదంతొక్కి తమ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుట కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రోజు తమ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా కరపత్రాలు పంచుతూ తమ ఊరిలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సరిత, కృష్ణమోహన్, శారద, స్వరూప యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేశవేణి మహేష్, ప్రధాన కార్యదర్శి రాకేష్, ప్రచార కార్యదర్శి నితిన్, రాకేష్, అభిషేక్, గణేష్ స్వామి, వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మారం కనకయ్య, కొమరయ్య యువశక్తి యూత్ సభ్యులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి ప్రధాన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షుడు

ముత్తారం.జూన్.11.: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నూతన ప్రధాన కార్యదర్శిగా దుద్దిల్ల శ్రీను బాబు నియామకం అయ్యారు.నూతనంగా నియామకమైన దుద్దిళ్ల శ్రీను బాబును ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

భగవద్గీత కంఠస్థంలో.. దోనెపూడి సునీత ఫస్ట్ క్లాస్..

- శృంగేరి పీఠం భగవద్గీత పోటీల్లో ఫస్ట్ క్లాస్ కైవసం చేసుకున్న దోనెపూడి సునీత.. - 31,000 నగదు పురస్కారం సర్టిఫికెట్ అందజేత.. - ప్రముఖుల నుండి వెల్లువెత్తుతున్న అభినందనలు..



ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, జూన్ 11 : ఇటీవల శృంగేరి పీఠం వారు నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో వైరాకు చెందిన దోనెపూడి సురేందర్ సతీమణి దోనేపూడి సునీత ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫస్ట్ క్లాస్‌ను కైవసం చేసుకుంది.. ఈ పోటీల్లో నిర్వాహకులు 730 శ్లోకాల్లో ఏ శ్లోకమైన అడిగిన వెంటనే కంఠస్థంగా చెప్పాల్సి . నిర్వాహకులు అడిగిన శ్లోకాలను అనర్గళంగా అంతస్థంగా చురుకుగా తెలియజేప్పి ఫస్ట్ క్లాస్‌కి ఎంపికైన ధోనెపూడి సునీతను పీఠం నిర్వాహకులు అభినందించారు.. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆధ్యాత్మికమైన ఈ పోటీలు నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని, ఈ పోటీల్లో ఫస్ట్ క్లాస్ సాధించడం ఆత్మ సంతృప్తి కలిగించిందని మునుముందు ఆధ్యాత్మిక అంశాల్లో ముందుంటూ.. ఆ భగవంతుని కటాక్షం పొందుతానని ఈ సందర్భంగా తెలిపారు ఫస్ట్ క్లాస్ సాధించిన సునీతను వైరాకు చెందిన ప్రముఖులు అభినందించారు..

జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహణ

◆ పీఏం జన్ మాన్ , డి.ఏ.జే.జి.యూ.ఏ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి : జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఏం జన్ మాన్, డి.ఏ.జే.జి. యూ.ఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఏం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డి.ఏ.జే.జి.యూ.ఏ (దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్ , రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని , 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పోడు భూముల కింద పట్టాలు జారీ చేసిన లబ్ధిదారులతో కూడా ఆ రోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత ,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి

◆ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి ప్రతినిధి : శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు.రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు.రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,.కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చని, కావున ఈ వ్యాధి నిరోధక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం, దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును. ఈ వ్యాక్సిన్ వినియోగం పైన మరియు ఇ-విన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ మరియు వైద్య సిబ్బంది పాల్గోన్నారు.

స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిదెందుకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్

సుల్తానాబాద్, జూన్ 11: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ మమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు(సుగులాంపల్లి శ్రీరాములపల్లి)లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్, మిషన్ భగీరథ మంచినీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్, ఏ.ఇ. రాజ్ కుమార్, సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, మంచినీటి సరఫరా సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

బీరప్ప పట్నాల మహోత్సవంలో జీవిఆర్, నారదాసు

మానకొండూర్, జూన్ 11, : కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలో నిర్వహిస్తున్న బీరప్ప పట్నాల మహోత్సవంలో బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పార్టీ నాయకులు రామంచ గోపాల్ రెడ్డి,సాయవేణి రాజు యాదవ్, అట్ల గట్టయ్య ,రామస్వామి, రాయికంటి కిరణ్, దాడి సతీష్. పురం అనిల్ తదితరులు జివి రామకృష్ణారావుతో పాటు మహోత్సవంలో పాల్గొన్నారు.



ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

తొర్రూరు, : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పి ఆర్ సి ని ప్రకటించాలని, పెండింగ్ 5 డి. ఏ. లకు 1 ప్రకటించడం సరైనది కాదని, మిగిలిపోయిన 317 జీవో బాధితులకు తగు న్యాయం చేసి వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, లేకపోతే ఉద్యమమే శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్ద వంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, నర్సింహులపేట మండల అధ్యక్షులు మహాదేవుని వీరేశం, దంతాలపల్లి మండల గౌరవ అధ్యక్షులు తెమడ హరిబాబు, ఎనగాండ్ల నాగిరెడ్డి, కుందారపు బాలలింగం మొదలగు వారు పాల్గొన్నారు.

బొంపల్లి శ్రీ రంగనాథస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామం లోని శ్రీ. భూగోదా సమేత శ్రీ. రంగనాథస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ నిర్ణయాలతో అభివృద్ధి పథంలో భారత్

- రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి
- 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం
- ఆపరేషన్ సింధూరుతో శక్తివంతదేశంగా అవతరణ
- బిజెపిని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదు
- సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి : ప్రధాని నరేంద్రమోదీ బటన్ నొక్కితే రైతుల ఖాతాల్లో నగదు పడతాయని, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కితే రైతుల ఖాతాలు ఖాళీ అవుతాయని సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఎద్దేవా చేశారు. నరేంద్రమోదీ 11యేళ్ళ పాలన పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా 70రోజుల పాటు వికసిత్ భారత్ పేరున కార్యక్రమాలను చెపట్టింది. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవితో కలిసి హరీష్ బాబు మాట్లాడుతూ, మోదీ 11యేళ్ళ పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్కు వివరించేలా సంకల్ప సహకారం కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. మోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఆపరేషన్ సింధూరుతో శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచిందని, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఫైటర్ జెట్లను తయారు చేసుకునే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. **81కోట్ల మందికి సన్నబియ్యం :** దేశంలోని 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలిని తీరుస్తున్న ఘణత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందన్ని హరీష్ బాబు 55కోట్లమంది జంధన్ ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను నేరుగా జమచేశారని గుర్తు చేశారు.అభివృద్ధి పనులను ఈ టెండర్ల ద్వారా నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజ నిర్మాణానికి పాటు పడుతోందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని 54రెట్లు పెంచడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించీఅమన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ ముగ్గురు ఎంపి, ఎమ్మెల్యేల్లో ఒక మహిళను చూడబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ, పసుపుబోర్డు ఏర్పాటు, ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం, రైల్వే, రోడ్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం మోదీ పాలనకు రెఫరెండమన్నారు. **అబద్దాలు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ :** ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వాచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేసిందని హరీష్ బాబు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై పట్టు కోల్పోయారని, ఆరు నెలలుగా 50సార్లు డిల్లీకి వెళ్ళినా రాహుల్ గాంధీ అపాయింటుమెంటు ఇవ్వడంలేదని సెటైర్ వేశారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెసుకు లేదని, తెలంగాణాలో డబల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యా రాణి, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, రేవెళ్ళి సందీప్, చాతరాజు రమేష్, కడారి అశోక్ రావు, సొదారి మహేందర్, రాజ్ కుమార్, గుడ్ల వెంకటేష్, నిర్మలదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలే ముద్దు - ప్రైవేట్ పాఠశాలలు వద్దు

- విద్యార్థుల తల్లిదండ్రులారా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించండి
- అనుమతులు లేని పాఠశాలలో చేర్పించి అవస్థలు పడవద్దు
- పెద్దపల్లి మండల విద్యాధికారి త్రిదండపాని సురేంద్ర కుమార్

పెద్దపల్లి ప్రతినిధి : విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అనుమతులు లేని పాఠశాలలో పిల్లలను చేర్పించి అవస్థలు పడవద్దని ప్రభుత్వ పాఠశాలలు - ముద్దు ప్రైవేటు పాఠశాలలు వద్దని మండల విద్యాధికారి త్రిదండపాణి సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం లోని పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి మండలంలో లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ బచ్చన్ పాఠశాల,లిటిల్ కక్రైన్స్ అను పాఠశాలలకు 2025 -26 విద్యా సంవత్సరానికి ఎలాంటి గుర్తింపు లేదని, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మూడు ప్రాథమికోన్నత పాఠశాలలు, 9 ప్రాథమిక పాఠశాలలు అన్ని వసతులతో కలవని కావున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలను కాదనుకొని ఎవరైనా విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే ఆ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతి ఉన్నది లేనిది, ఫీజు వివరాలు సరిచూసుకోగలరని, అనుమతులు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని పెద్దపల్లి మండల విద్యాధికారి త్రిదండపాని సురేంద్ర కుమార్ ప్రకటనలో తెలియజేశారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమం పెద్దపల్లి మండల బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో పిఎస్ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్నం భోజనం కార్మికులు, స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రీఓపెనింగ్ అవుతున్న సందర్భంలో మధ్యాహ్న భోజనం సంబంధించి వంట సామాగ్రిని మరియు స్కూలు పరిసరాల పరిశుభ్రతను గూర్చి ఎఫ్ ఎల్ ఎన్ గూర్చి ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని, పాఠశాలలు పునర్ ప్రారంభించిన సందర్భంగా పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎమ్స్ హనుమంతు, పురుషోత్తం, సురేంద్ర కుమార్, దశరథం, ఆర్పీలు ప్రవీణ్ అనిల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులు స్కావెంజర్స్ సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలపై దృష్టి సారించి అభివృద్ధికి పాటుపడాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం,జూన్ 11,: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులోని మత్స్య గిరీంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఆలయ ఆవరణలో బుదవారం నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారై గోపురం నిర్మాణ పనులకు భూమి పూజ చేసినానతరం ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రమాణం చేయించగా నూతన పాలకవర్గం భాధ్యతలు స్వీకరించారు. కొత్తగట్టు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొంటూ భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించి ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడాలని నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ఆలయ నూతన చైర్మన్ కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలు తాడిచెర్ల తిరుపతి,ఎడ్ల తిరుపతి,రామగిరి తిరుమల, కె.రత్నం,కె.లక్ష్మణరావు, ఎం.రవీందర్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఆలయ మాజీ చైర్మన్ ఉప్పుగండ్ల మల్లారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెపు అజయ్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

శంకరపట్నం,జూన్ 11,: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుదవారం వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్ ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి శ్రీరాంపూర్ వాసికి స్ఫూర్తి పురస్కారం అవార్డు

- పురస్కారం అందుకున్న సయ్యద్ జావిద్ పాషా

ముత్తారం.జూన్.11.: ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ జావిద్ పాషా స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు.హైదరాబాద్ రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాసులు, మోటివేషన్ క్లాసులు, అనాథ పిల్లలకు కౌన్సిలింగ్ క్లాసులు,అనాథ పిల్లల హక్కులకై పోరాటం చేయడం, అనేక సామాజిక కార్యక్రమాలు చేయడం పట్ల ఆయనకు ఈ అవార్డును అందించారు. వ్యవస్థాపకులు మధు ధర్మారెడ్డి ఈ అవార్డును సయ్యద్ జావిద్ పాషాకు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగుల నరసింహారెడ్డి, కట్కూరి శంకర్, కే.చంద్రశేఖర్ రెడ్డి, దేవి నర్సయ్య, మ్యాజిక్ రాజా, జబ్బర్ ఖాన్ తదితరులున్నారు. పురస్కారం అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.

బాధిత కుటుంబానికి 49 వేలు, క్వింట బియ్యం అందజేత

తొర్రూరు, : తొర్రూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుకుంట్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రూ.49 వేలు, కింట బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులుమాట్లాడుతూఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిలసహకారంతో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం తరపున అందించే సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషిచేస్తామన్నారు. నరసయ్యమృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు.

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

ముత్తారం.జూన్.11.: ముత్తారం మండలంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో వ్యవసాయ భూమి చదును చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ అదుపు తప్పి ఎత్తైన ప్రదేశం నుంచి కింద పడింది.దీంతో డ్రైవర్ గసిగంటి శ్రీనుకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

ఐదేండ్లలోపు చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

తొర్రూరు, : ఐదేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సిడిపిఓ కే కమలాదేవి తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరుకల బజార్ అంగన్?వాడీ కేంద్రం ఆధ్వర్యంలో 'అమ్మ మాట.. అంగన్వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు, మహిళలకు ఎగ్ బిర్యానీ వండి వడ్డించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఐదేండ్లలోపు పిల్లలు అంగన్ వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల ఎదుగుదల, మహిళల ఆరోగ్యానికి అంగన్వాడీ కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ నడిగడ్డ శైలజ, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

పిల్లలకు పరిశుభ్ర వాతావరణాన్ని ఉండేలా చూసుకోవాలి

- మండల విద్యాధికారి హరిప్రసాద్

ముత్తారం.జూన్.11.: ముత్తారం మండల విద్యాధికారి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులందరికీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను సాధించడానికి అనుగుణంగా రూపొందించబడిన పీరియడ్ ప్లాన్ పుస్తకాలను ఉపాధ్యాయులు తమ తరగతి బోధనలో ఉపయోగించి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యాసన వాతావరణాన్ని కృత్యాధర అభ్యసన కేంద్రంగా చేయాలని మండల విద్యాధికారి హరిప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు.అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు.మండలంలోని అన్ని పారిశుధ్య నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలను శుభ్రంగా ఉంచాలని పిల్లలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని ఎల్లపుడు ఉండేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో ముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పద్మా దేవి,లక్కారం హైస్కూల్ ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ రాజేశ్వర్ రావు,పోతారం హైస్కూల్ హెడ్ మాస్టర్ లక్ష్మి రాజాం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, రిసోర్స్ పర్సన్స్ మల్లేశం, సతీష్, అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిఆర్పిలు,ఎంఆర్సి సిబ్బంది,మధ్యాహ్న భోజన నిర్వహకులు,పారిశుధ్ద్య నిర్వహకులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

తిమ్మాపూర్, జూన్ 11,: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణాలకుఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మధు బుదవారం భూమి పూజ చేశారు.నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఇండ్ల నిర్మాణాలకు మహిళా సంఘాల ద్వారా రుణ సౌకర్యం అందించడంతో పాటు, 10 ట్రిప్పుల ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని మామిడి అనిల్ కుమార్ లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి జంగా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం ఆది రెడ్డి, సాయిల్ల రజినీకాంత్, చిగుర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాప్‌లో కచరా, వ్యర్థ పదార్తలతో బీర్ల అమ్మకం..

- పర్యవేక్షణ లోపంతో ఇలాంటి సంఘటనలు..

- సంబంధిత అధికారులు తనిఖీ చేయడం లేదని ఆరోపణలు..

జగిత్యాల, ప్రతినిధి : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం వైన్ షాప్ లో కచరా బీర్లు కల కలం రేపుతున్నాయి.. వివరాలలోకి వెళ్తే తిరుమలపూర్ గ్రామంలో ఎల్లమ్మ పట్నల సందర్భంగా మహా లక్ష్మి వైన్ షాప్ లో సదరు వ్యక్తి ఆరు బీర్లు తీసుకోగా అందులో మూడు బీర్ల లో కచరా, వ్యర్థ పదార్థలతో ఉండటంతో ఆ వ్యక్తి వైన్ షాప్‌కి వెళ్లి అడుగగా నీ ఇష్టం వచ్చిన కాడ చెప్పుకోండి మాకు సంబంధం లేదు అనడం జరిగింది అన్నారు ..ఇలా లైసెన్స్ ఉన్న వైన్ షాప్ కల్తీ మందు అమ్మితే ప్రాణాలు హరించడం ఖయమని భాధితులు మోర పెట్టుకుంటున్నారు.. సంబదిత అధికారులు పట్టించుకడం లేదని ఆరోపణలు.. వైన్స్ షాప్‌ల మీద సంబదిత అధికార యంత్రంగం పర్యవేక్షణ, నీఘా కరువ్వడం తో నే ఇలాంటి కల్తీ మందు ఏరు లై పారుతుందని,అలాగే ప్రతి నెల మామూళ్లు ముడుతున్నాడం తో వైన్స్ షాప్‌ల మీద కన్నెత్తి చూడడం లేదని భాధితులు ఆరోపణలు చేస్తున్నారు.. ఇక నైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు జరగకుండా వైన్ షాప్ ల మీద తగు చర్యలు తీసుకోవాలని భాధితులు కోరుకున్నారు..

సూపర్ కంఫర్ట్‌తో మార్కెట్‌లోకి ఈవీ ఆటో రిలీజ్.. 160 కిలో మీటర్ల మైలేజ్‌తో ఆకట్టుకుంటున్న ఫీచర్లు

ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాల వాడకం గణనీయంగా ఉందనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఈవీ వాహనాలు ఎక్కువగా వ్యక్తిగతంగా వాడుకునేలా రూపొందిస్తున్నారు కానీ రవాణా రంగానికి ఉపయోగపడేలా ఈవీ వాహనాలు మార్కెట్‌లో రిలీజ్ కావడం లేదు. అయితే ప్రజారవాణాకు ఉపయోగపడే ఆటోల్లో కొన్ని రకాల ఈవీలు అందుబాటులో ఉన్నా మైలేజ్ విషయంలో పెద్దగా ఆకర్షించడం లేదు. ఎందుకంటే చాలా మంది ఆటో డ్రైవర్లు ఇంటి వద్ద చార్జ్ చేసుకుని రోజంతా తిరిగేంత మైలేజ్ వచ్చే ఆటోలు ఉంటే ఈవీ వైపు మళ్లే అవకాశం ఉంది. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ గ్రీవ్స్ ఎల్లా కార్గోతో ద్వారా సరికొత్త ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్లా సిటీ పేరుతో రిలీజ్ చేసిన ఈ ఈవీ ఆటోలు కచ్చితంగా ఆటోడ్రైవర్లకు నచ్చుతాయని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రీవ్స్ కంపెనీ రిలీజ్ చేసిన ఈవీ ఆటోల గురించి వివరాలను తెలుసుకుందాం. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ఆటో డ్రైవర్లకు ఉపయోగపడేలా గ్రీవ్స్ ఈవీ ఆటోలను లాంచ్ చేసింది. గ్రీవ్స్ ఎల్లా సిటీ 9.6 కేడబ్ల్యు మోటార్, శక్తివంతమైన10.8కేడబ్ల్యుహెచ్ లిథియం అయాన్ బ్యాటరీతో వస్తుంది. అలాగే పట్టణ ప్రయాణాలకు అనువుగా ఉంటుంది.14-డిగ్రీల గ్రేడబిలిటీ, 49ఎన్ఎం టార్క్, హిల్ హెల్ప్ అసిస్ట్ వంటి అగ్రశ్రేణి లక్షణాలతో ఈ ఈవీ ఆటో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ ఈవీ రద్దీగా ఉండే నగర వీధుల్లో నావిగేట్ చేయడం ఒక మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఈవీ ఆటో ఐఓటీ సామర్థ్యాలతో కూడిన అత్యాధునిక 6.2 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వస్తుంది. అలాగే వినియోగదారులకు నిజ-సమయ సమాచారంతో పాటు నావిగేషన్‌ను అందిస్తుంది. భద్రత విషయానికి వస్తే ఈ ఈవీ ఆటో మన్నికైన పూర్తి మెటల్ బాడీతో వస్తుంది. అలాగే 3సంవత్సరాల వారెంటీతో పాటు ఐదు సంవత్సరాల పొడిగింపు వారెంటీ ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటుంది.ఈఈవీ ఆటో నిర్వహణ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది ఒకే ఛార్జ్‌పై దాదాపు 160 కిలోమీటర్ల ఆకట్టుకునే పరిధితో గ్రీవ్స్ ఎల్లా సిటీ డ్రైవర్లను ఆకర్షిస్తుంది. ఎల్లా సిటీ కచ్చితంగా విప్లవాత్మక మార్పులను తీసుకొస్తుందని గ్రీవ్స్ ప్రతినిధులు పేర్కొంటున్నారు.ం

ఎక్కడైనా, ఎప్పుడైనా ఐపీఎల్.. జియో స్పెషల్ రీఛార్జ్ ప్యాక్‌లు

ఐపీఎల్ కొత్త సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2024 సీజన్ మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానుంది. మార్చి 22వ తేదీ నుంచి ఐపీఎల్ ప్రారంభంకానుండడంతో అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే ఐపీఎల్ మ్యాచ్‌లో జియో ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యూజర్ల కోసం జియో ప్రత్యేక ప్యాక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రయాణంలో ఉన్న సమయంలో లేదా వైఫై అందుబాటులో లేని సమయంలో ఉపయోగపడేలా ఈ ప్లాన్స్‌ను జియో తీసుకొచ్చింది. ఇంతకీ జియో అందిస్తున్న ఈ కొత్త రీఛార్జ్ ప్లాన్స్ ఏంటి.? వాటి పూర్తి వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎక్కువ డేటా లభించేలా ఈ ప్లాన్స్‌ను తీసుకొచ్చారు. రూ.667, రూ.444తో యూజర్లకు ఈ ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రూ. 667 తో రీఛార్జ్ చేసుకుంటే 90 రోజుల వ్యాలిడీటీ లభిస్తుంది. అయితే ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే కేవలం డేటా బెనిఫిట్స్ మాత్రమే పనిచేస్తుంది. దీంతో వాయిస్ కాలింగ్, ఎస్ఎమ్ఎస్ వంటి ప్రయోజనాలేమీ ఉండవు. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోవాలంటే కచ్చితంగా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే మొత్తం 150 జీబీ డేటా లభిస్తుంది. రోజువారీ పరిమితి లేకుండా డేటాను ఉపయోగించుకోవచ్చు. ఇక రూ. 444తో రీఛార్జ్ చేసుకుంటే 100 జీబీ డేటా లభిస్తుంది. దీనికి 60 రోజుల వ్యాలిడిటీని అందిస్తారు. ఈ ప్లాన్‌కు కూడా ఏదో ఒక బేస్ ప్లాన్ ఉండాల్సిందే. ఇదిలా ఉంటే జియో యాప్‌లో ఐపీఎల్ వీక్షించవచ్చు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ లేని వారు కూడా ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించారు. ఇక జియో యూజర్లు మాత్రమే కాకుండా ఇతర టెలికాం యూజర్లు సైతం జియో యాప్‌లో మ్యాచ్‌లను వీక్షించవచ్చు.

ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

● కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే కూల్చి వేస్తాం...

కమలాపూర్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులను బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి రైల్వే అధికారులు, ఆర్ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై వాకబు చేశారు. దాదాపు 10ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల జాప్యం వల్ల ప్రజలంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సుమారు 70కోట్ల నిధులు ఆర్ఓబి నిర్మాణ కోసం కేటాయించిన పనులు ఇన్నేళ్లుగా మందకోడిగా కొనసాగుతూ వచ్చాయన్నారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారులు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబితో తామే కూల్చి వేస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించడంతో ప్రస్తుత ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రైల్వే అధికారులు అశ్రద్ధ కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా ఇన్నేళ్లుగా ఆర్ఓబి నిర్మాణ పనులు ముందుకు కొనసాగలేదని తెలిపారు. ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ ఇక్కడి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ప్రయాణ కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో రైల్వే గేటు వద్ద వేచి ఉండే సమయం తగ్గి ప్రమాదాలు నివారించే పరిస్థితి ఉండడంతోపాటు ఈ ప్రాంతం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లతోపాటు, స్థానికులకు, ప్రజలకు ఎంతో ప్రయోజన కరంగా, సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు రైల్వే ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేకపోతే ఆర్ఓబిని కూల్చివేసి, ప్రజలకు క్షమాపణ చెప్తామని రైల్వే అధికారులను ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఆర్ఓబి నిర్మాణ పనుల పట్ల అశ్రద్ధ వహించకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధి కాంట్రాక్టర్, రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాద వెంకట్ రెడ్డి, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బండారి సుధాకర్, చిట్టీ సుందరయ్య, పిట్టల సతీష్, ర్యాకం సుధాకర్, జూలీ శంకర్, దండబోయిన శ్రీనివాస్,ర్యాకం సదానందం, గుండెకారి శ్రీనివాస్, వీర్ల లచ్చన్న, బండారి శ్రీనివాస్, ఆకినపెల్లి రవీందర్, ఎగ్గొజు శ్రీనివాస్, తోట రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఆ కంపెనీల్లో పెట్టుబడితో మూడేళ్లల్లోనే నమ్మలేని లాభాలు.. టాప్ సెవెన్ కంపెనీలివే..!

ప్రస్తుత రోజుల్లో డబ్బు సంపాదించడం అనేది ప్రతి ఒక్కరూ చేసే పని అయినా పెద్ద స్థాయి అవసరాలకు సొమ్ము లేక ఇబ్బంది పడుతున్నారు. అయితే భవిష్యత్ అవసరాలను అర్థం చేసుకుని ఇప్పటి నుంచే పెట్టుబడి మార్గం వైపు పయనించే వారే అప్పులపాలు కాకుండా ఉంటారని నిపుణుల భావన ఈ నేపథ్యంలో చిన్న పొదుపు పథకాల వైపు స్థిర రాబడి కోసం కొంత మంది పెట్టుబడిదారులు వెళ్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం స్టాక్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. రిస్క్ అయినా పర్లేదు అనుకునే వారికి తక్కువ సమయంలో అధిక రాబడికి ఇవి సోలవ్యంగా ఉంటాయి. ఇటీవల ట్రేడింగ్ సెషన్‌లో తీవ్ర పతనం మధ్య స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ గేజ్ 5.11 శాతం క్షీణించగా, మిడ్ క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం క్షీణించింది. అయితే ఇంత క్షీణతలో కూడా కొన్ని కంపెనీల పెట్టుబడిదారులు మాత్రం ఎలాంటి నష్టం లేకుండా లాభాలను గడిస్తున్నారు. ప్రస్తుతం మూడేళ్ల నుంచి పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఇస్తున్న లార్జ్‌క్యాప్ ఈక్విటీ కంపెనీల గురించి ఓ సారి తెలుసుకుందాం. నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్‌పి బీఎస్ఈ 100 ఇండెక్స్‌లో ఉన్న నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 23.09 శాతం, రెగ్యులర్ 22.06 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 23,307.26 కోట్లుగా ఉంది.ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్‌లో ఒక భాగం అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ బ్లూచిప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 20.29 శాతం, రెగ్యులర్‌లో 19.57 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 52,186.35 కోట్లుగా ఉన్నాయి. జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ ఎస్అండ్ పీ బీఎస్ఈ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన జేఎం లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్‌లో 19.77 శాతం, రెగ్యులర్ ప్లాన్లో 18.74 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 108.19 కోట్లుగా ఉన్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 20.08 శాతం, రెగ్యులర్ 19.37 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 31,859.12 కోట్లుగా ఉన్నాయి. బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్ ఒక భాగం అయిన బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.31 శాతం రాబడిని ఆర్జించింది. రెగ్యులర్‌లో 16.90 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 1,823.14 కోట్లుగా ఉన్నాయి. ఇన్వెస్కో ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్‌లోని ఇన్వెస్కో ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 18.12 శాతం, రెగ్యులర్లో 16.44 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ. 955.75 కోట్లుగా ఉంది. ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ నిఫ్టీ 100 ఇండెక్స్‌కు ఒక భాగం అయిన ఎడెల్వీస్ లార్జ్ క్యాప్ ఫండ్ గత మూడేళ్లలో డైరెక్ట్ ప్లాన్లో 17.63 శాతం, రెగ్యులర్లో 15.85 శాతం రాబడిని అందించింది. దీని నిర్వహణలో రోజువారీ ఆస్తులు (ఏయూఎం) రూ.786.62 కోట్లుగా ఉన్నాయి.

పేటీఎంలో మన సొమ్ము సురక్షితమేనా..? అనుమానాలకు చెక్ పెట్టాల్సిందే..!

ప్రస్తుత రోజుల్లో భవిష్యత్ అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పెట్టుబడి పెట్టడం పరిపాటిగా మారింది. 2016 నోట్ల రద్దు సమయంలో లైమ్‌లైట్‌లోకి వచ్చిన పేటీఎం ద్వారా కొంత మంది పెట్టుబడిదారులు వివిధ పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెట్టారు. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్చి 15 తర్వాత కొత్త డిపాజిట్లను స్వీకరించకుండా లేదా క్రెడిట్ లావాదేవీలను అనుమతించకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతా/ వాలెట్‌ను నియంత్రిస్తూ ఆదేశాన్ని జారీ చేసింది. అయితే పేటీఎం ద్వారా పెట్టుబడి పెట్టిన మన సొమ్ము ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎన్‌పీఎస్ పెట్టుబడుల పరిస్థితి ఏంటి? అనే అనుమానం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలో పేటీఎం ఇటీవల ఎఫ్ఏక్యూలను రిలీజ్ చేసింది. ఈ ఎఫ్ఏ?క్యూల్లో మన అనుమానాలన్నీ నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి పేటీఎం ఎఫ్ఏక్యూల గురించి వివరాలను తెలుసుకుందాం. పేటీఎం యాప్, దాని సేవలు మార్చి 15 తర్వాత పని చేస్తూనే ఉంటాయా? అవును, వినియోగదారులు ఎటువంటి అంతరాయం లేకుండా పేటీఎం యాప్‌లో సేవలను ఉపయోగించుకోవచ్చు. పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషీన్లు సజావుగా పనిచేస్తూనే ఉంటాయా? అవును పేటీఎం క్యూఆర్ కోడ్‌లు, సౌండ్ బాక్స్, కార్డ్ మెషీన్లు కూడా పూర్తిగా పనిచేస్తాయి. ఇది వారి రోజు వారీ లావాదేవీల కోసం ఈ సేవలపై ఆధారపడే మిలియన్ల మంది వినియోగదారులు, వ్యాపారులకు నిరంతర సౌలభ్యాన్ని అందిస్తుంది. టికెట్లను బుక్ చేసుకోవచ్చా? పేటీఎం యాప్‌లోని చలనచిత్రాలు, ఈవెంట్లు, ప్రయాణం (మెట్రో, ఫ్లైట్, రైలు, బస్సు) టికెట్ బుకింగ్స్, మరిన్నింటితో సహా అన్ని ఇతర సేవలు పూర్తిగా పనిచేస్తాయి. రీచార్జ్ చేసుకోవచ్చా..? వినియోగదారులు తమ మొబైల్ ఫోన్, డీటీహెచ్ లేదా ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లను రీఛార్జ్ చేయడం కొనసాగించవచ్చు. పేటీఎం యాప్ ద్వారా నేరుగా అన్ని యుటిలిటీ బిల్లులను (విద్యుత్, నీరు, గ్యాస్, ఇంటర్నెట్) సులభంగా చెల్లించవచ్చు. పేటీఎం డీల్స్ రెస్టారెంట్ ఆఫర్లు అవును పేటీఎం డీల్స్ మునుపటిలాగా మార్చి 15 తర్వాత కూడా నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయి. వినియోగదారులు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఆఫర్లు, డిస్కౌంట్లను ఆస్వాదించడాన్ని సిలిండర్లు, విద్యుత్ బిల్లులు కట్టవచ్చా? అవును, మీరు ఈ సదుపాయాన్ని కొనసాగించవచ్చు. బీమా కొనుగోలు వినియోగదారులు బైక్, కారు, ఆరోగ్యం, మరిన్నింటి కోసం కొత్త బీమా పాలసీలను కొనుగోలు చేయడం కొనసాగించవచ్చు లేదా పేటీఎం యాప్‌ను ఉపయోగించి ప్రీమియంలు చెల్లించవచ్చు. ఫాస్టాగ్‌ను కొనుగోలు చేయవచ్చా..? అవును ఇప్పటికే పేటీఎం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఫాస్టాగ్స్‌ను అందిస్తుంది. అలాగే పేటీఎం యాప్‌లో ఇతర భాగస్వామ్య బ్యాంకుల ఫాస్టాగ్ రీఛార్జ్‌లను కూడా అందిస్తుంది. అయితే మీరు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్‌ను కొనుగోలు చేయలేరు పెట్టుబడులు సురక్షితమేనా..? పేటీఎం మనీతో ఈక్విటీ, మ్యూచువల్ ఫండ్స్ లేదా ఎన్‌పీఎస్ వంటి పెట్టుబడులు సురక్షితంగా ఉన్నాయి. పేటీఎం మనీ లిమిటెడ్ సెబీ-నియంత్రిత మరియు పూర్తిగా కట్టుబడి ఉంది. పేటీఎం యాప్‌లో బంగారం కొనడం లేదా అమ్మవచ్చా..? మీరు పేటీఎం యాప్‌లో డిజిటల్ బంగారాన్ని కొనడం లేదా అమ్మడం కొనసాగించవచ్చు. అలాగే మీ పేటీఎం గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ పని చేస్తున్నాయి. ఎంఎంటీసీ-పీఏఎంపీతో రక్షణ ఉంటుంది.

ఆధార్ కార్డ్‌కి లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను ఎలా మార్చాలి?

ప్రస్తుతం ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఇది అనేక వాటికి లింక్ చేయవచ్చు. ఇది గుర్తింపు పత్రం మాత్రమే కాదు, చిరునామా రుజువు కూడా. ఇది వివిధ ప్రభుత్వ సబ్సిడీలకు కూడా ఆధారం. ఆధార్ కార్డ్‌లో వ్యక్తి ఫోటో, చిరునామా మొదలైన వాటితోపాటు బయోమెట్రిక్ డేటా ఉంటుంది. ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ చేయడం తప్పనిసరి అయిపోయింది. అయితే మొబైల్ నంబర్ లింక్ చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆన్‌లైన్ ఆధార్ ధృవీకరణకు మొబైల్ నంబర్ అవసరం. అలాగే ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్‌ను మార్చుకోవచ్చు. మొబైల్ నంబర్‌ని ఆధార్ కార్డ్‌కి లింక్ చేయడం ఎలా? మీకు సమీపంలోని ఏదైనా ఆధార్ నమోదు కేంద్రానికి వెళ్లండి. అక్కడి సిబ్బంది నుంచి సంబంధిత ఫారాన్ని పొంది నింపాలి. ఆ తర్వాత మీ వేలి బయోమెట్రిక్ తీసుకుంటారు. డేటాబేస్‌లోకి లాగిన్ అవుతుంది. ఇప్పుడు మొబైల్ నంబర్ మీ ఆధార్ డేటాబేస్‌కి జోడించబడుతుంది. దీని కోసం 50 రూపాయల చార్జ్ చేయబడం జరుగుతుంది. మొబైల్ నంబర్‌ను మార్చడం ఎలా? ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కి వెళ్లి సంబంధిత ఫారమ్‌ను పొంది నింపండి. మీ బయోమెట్రిక్ ద్వారా ఆధార్ లాగిన్ అవుతుంది. ఇప్పుడు దానికి మీ కొత్త మొబైల్ నంబర్‌ను జోడించండి. 30 రోజుల్లోగా ఆధార్ డేటాబేస్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ అవుతుంది. ఈ సేవకు రూ.50 చార్జీ ఉంటుంది. ఇదిలా ఉండగా, ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే ఎంపిక ఇప్పుడు నిలిపివేయబడింది. ఆధార్ కేంద్రానికి వెళ్లకుండానే ఆధార్ సేవ పొందేందుకు మార్గం ఉంది. ఇండియా పోస్ట్ సర్వీస్ వెబ్‌సైట్ ద్వారా ఇది సాధ్యమవుతుంది. దీని కోసం ఇక్కడున్న లింక్‌ను క్లిక్ చేయాల్సి ఉంటుంది. పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ మొదలైన వివరాలను పూరించండి. ఆ తర్వాత సర్వీస్ డ్రాప్‌డౌన్‌లో ఆధార్ సేవలను ఎంచుకోండి ఇక్కడ ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు రెండు ఎంపికలు ఉంటాయి. ఆధార్ నమోదు, ఆధార్‌కు మొబైల్ లింక్ చేయడం. మొబైల్ లింకింగ్ అప్‌డేట్ ఎంపికను ఎంచుకోండి. మొబైల్‌లో వచ్చిన ని నమోదు చేసి సమర్పించండి. అప్పుడ్ మీ సమీపంలోని పోస్టాఫీసుకు వెళుతుంది. ఒక అధికారి మీ వద్దకు వచ్చి ధృవీకరణ చేస్తారు.

చెంచా కాదు.. చేతులతో తింటే శరీరానికి ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?

కాలంతోపాటు ఆహారపు అలవాట్లలో కూడా అనేక మార్పులు వచ్చాయి. నేటి బిజీ లైఫ్‌లో ప్రతి ఒక్కరూ యాంత్రిక జీవనానికి అలవాటు పడిపోయారు. కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర కూడా కరువైంది. ఏది పడితే అది తినేస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని దూరంపెట్టి, ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్‌తో కడుపు నింపేసుకుంటున్నారు. అది కూడా నిలబడి, పరిగెడుతూ స్పూన్లు, ఫోక్‌స్పూన్‌ల మీద ఆధారపడుతున్నారు. చేతులు ఎంగిలి కాకుండా, పెదాలకు అంటకుండా స్పూన్‌తో తినడం చాలామందికి అలవాటుగా మారింది. ఇలా తినటం స్టేటస్ సింబల్‌గా భావించేవారు చాలా మంది ఉన్నారు. చేతులతో ఆహారం తినేవారిని చీప్‌గా చూస్తుంటారు. కానీ, ఆ పద్ధతిలో ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా..? దీనిపై నిపుణులు ఏమంటున్నారు..? తదితర వివరాలు మీ కోసం.. స్పూన్లు, ఫోక్ స్పూన్లు కాకుండా.. ఆహారాన్ని చేతులతో తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో చాలా మంది తినడానికి చెంచా ఉపయోగిస్తున్నారు. దీని వల్ల తిన్న ఆహారం జీర్ణం కావడం కష్టమవుతుంది. అయితే చేతులతో తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: చేతులతో తినే సమయంలో ముందుగా ఆహారాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుంటాం. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. పోషకాలను బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. 2. రుచిని పెంచుతుంది: చేతులతో ఆహారం తినేవారిలో ఆహారాన్ని చేయి తాకగాన్నే నాడుల ద్వారా మెదడు, పొట్టకు సంకేతాలు చేరుతాయి. దీని వల్ల జీర్ణరసాలు, ఎంజైములు విడుదలై జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. చేతులతో తినే సమయంలో ఆహారాన్ని నేరుగా చేతిలోకి తీసుకుని నోటిలో పెట్టుకుంటాం. అప్పుడు ముక్కుద్వారా ఆ వాసన ఆహారం రుచిని మరింత పెంచుతుంది. ఇది చెంచాతో తినేటప్పుడు అనుభవించదు. 3. నియంత్రణల పరిమాణం: మన చేతులతో తినేటప్పుడు మనం తినే ఆహారాన్ని సహజంగా కొలుస్తాము. చెంచాతో తింటే అతిగా తినే అవకాశం ఉంది. చెంచాతో అతిగా, వేగంగా తినడం వల్ల శరీరంలోని రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. ఇది టైప్ -2 దయాబెటిస్‌కు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 4. స్పర్శ ద్వారా అనుభూతి: మనం మన చేతులతో తినేటపుడు ఆహారం ఆకృతి, ఉష్ణోగ్రతను పసిగట్టవచ్చు. ఇది ఆహారంతో మరింత సన్నిహిత సంబంధాన్ని ఏర్పరుస్తుంది. అంతేకాదు.. మన చేతులు, కడుపు, పేగులు కొన్ని మంచి బ్యాక్టీరియాలను కలిగి ఉంటాయి. ఇవి మనల్ని వ్యాధుల నుంచి కాపాడతాయి. 5. సాంస్కృతిక ప్రాముఖ్యత: చేతులతో భోజనం చేయడం చాలా మందికి ఆచారం. ఇది కుటుంబం కలిసి తినడం సామాజిక కోణాన్ని మెరుగుపరుస్తుంది. 6. మనసుకు మంచిది: చేతులతో భోజనం చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మనసుకు ఆనందం కలుగుతుంది. వీలైనంత వరకు చేతులతో తినండి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చేతుల్లో హానిచేయని బ్యాక్టీరియా ఉండడం వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పర్యావరణంలోని వివిధ హానికారక సూక్ష్మజీవుల నుంచి శరీరాన్ని కాపాడుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఎప్పుడూ చెంచాతో కాకుండా చేతులతో తినండి.

గసగసాలు గట్టిగా తినండి.. మధుమేహం నుండి గుండె జబ్బుల వరకు పరార్..!

గసగసాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో గసగసాలు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఎందుకంటే ఇవి చల్లటి గుణాన్ని కలిగి ఉంటాయి. అద్భుత ఔషధ గుణాలు కలిగి ఉన్న గసగసాలు తినటం ద్వారా పీచు, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, జింక్, విటమిన్లు సమృద్ధిగా లభిస్తాయి. అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. నాడీ వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో గసగసాలు ఉపయోగపడతాయి. గసగసాలు తినడం వల్ల పొట్టకు చల్లదనం చేకూరుతుంది. ఇది ఎసిడిటీ, మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. గసగసాలు తినడం వల్ల శరీరంలో రక్తం కొరత తీరుతుంది. ఇవి ఎముకలను దృఢంగా చేస్తాయి. వేసవిలో తినడం వల్ల శరీరానికి లెక్కలేనన్ని ప్రయోజనాలు కలుగుతాయి. గసగసాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇక్కడ తెలుసుకుందాం. మెదడు సామర్థ్యం: మెదడుకు నరాల, రక్త కణాల ప్రవాహాన్ని నియంత్రించే సామర్థ్యం గసగసాలకు ఉంది. మెదడులోని నాడీ కణాలు ఉత్తేజితం కావడం వల్ల మెదడు సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి పాలలో ఉడకబెట్టిన గసగసాలు తింటే పిల్లల్లో జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. పెద్దలు గసగసాల పాలను తాగడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఎముకల ఆరోగ్యం: గసగసాలలో కాల్షియం, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనవి. అలాగే ఎముకల మధ్య బంధన కణజాలాన్ని బలపరుస్తుంది. దీంతో కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. రక్త ప్రసరణ: గసగసాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. గసగసాలలో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. నిద్రలేమి: నిద్రలేమితో బాధపడేవారు రాత్రిపూట గసగసాలు ఎక్కువగా తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ఒత్తిడిని తగ్గిస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తి:మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి విటమిన్ సి ఎంత ముఖ్యమైనదో జింక్ కూడా అంతే ముఖ్యం. గసగసాలలో జింక్ పుష్కలంగా ఉంటుంది. దీనిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. థైరాయిడ్ సమస్య:థైరాయిడ్ గ్రంధికి జింక్ చాలా ముఖ్యమైన పోషకం. ఇది థైరాయిడ్ హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు జింక్ పుష్కలంగా ఉండే గసగసాలను తీసుకోవచ్చు. నోటి పుండు:తరచుగా నోటిపూత వచ్చినప్పుడు గసగసాలు తింటే ఉపశమనం లభిస్తుంది. యాంటీ బాక్టీరియల్ కాకుండా, గసగసాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. రాత్రి పూట గసగసాలు మెత్తగా చేసి పాలలో మరిగించి తాగాలి. ఇది ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తుంది.

బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారించే అద్భుత పండు ఇది.. మహిళలు తప్పక తినాల్సిందే



మహిళల్లో అధికంగా వచ్చే అనారోగ్య సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ముఖ్యమైనది. అయితే బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు తీసుకునే అనేకానేక చర్యల్లో ఆహారం ఒకటి. సరైన ఆహారం తింటే శరీరంలో క్యాన్సర్ కారకాలు ఉత్పత్తి కాకుండా నివారించవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారించే ఆహారాల్లో పుచ్చకాయ ముఖ్యమైనది. ఇది రుచికి ఎంత కమ్మగా ఉంటుందో, దాని వల్ల చాలా ప్రయోజనాలు కూడా అంతే అధికంగా ఉన్నాయి. పుచ్చకాయలో 90 శాతం నీరు ఉంటుంది. కాబట్టి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ఈ పండు ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వివిధ వ్యాధులను దూరం చేస్తాయి పుచ్చకాయ క్యాన్సర్‌ను నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ (కణాలను నాశనం చేసే క్రియాశీల అణువులు) తొలగించడంలో సహాయపడతాయి. అందుకే పుచ్చకాయ వివిధ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. పుచ్చకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా క్యాన్సర్ నివారించడంలో సహాయపడుతుంది. ప్రత్యేకంగా ఇది రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పుచ్చకాయలో ఉండే లైసోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ సూర్యుని అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఫలితంగా పుచ్చకాయ సన్ టాన్ తొలగించడమే కాకుండా, చర్మ క్యాన్సర్‌ను కూడా నివారిస్తుంది. పుచ్చకాయలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ పుచ్చకాయ తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. అంతేకాకుండా ఈ సీజనల్ వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కళ్లను రక్షిస్తుంది. నీటి కంటెంట్‌తో పాటు, పుచ్చకాయలో తగినంత మొత్తంలో విటమిన్-బి6 ఉంటుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజూ పుచ్చకాయ తినడం వల్ల వేసవితాపం నుంచి కాపుడుకోవచ్చు. పుచ్చకాయలో ఎక్కువగా నీరు ఉంటుంది. కేలరీల కంటెంట్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి శరీర బరువును తగ్గించుకోవాలనుకుంటే, ప్రతిరోజూ మీ ఆహారంలో ఈ పండును తీసుకోవచ్చు.

ఆలివ్ ఆయిల్‌తో అద్భుతాలు..! ఇలా వాడితే మధుమేహం పరార్..

మధుమేహం అనేది ఒక దీర్ఘకాలిక అనారోగ్య సమస్య. ఈ వ్యాధి ఒకసారి వస్తే ఎప్పటికీ నయం కాదు. ఎందుకంటే దీనిని పూర్తిగా నయం చేసే చికిత్స ఇంతవరకు అందుబాటులోకి రాలేదు. చాపకింద నీరులా సోకే మధుమేహం రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. రక్తంలో గ్లూకోజ్ పెరిగినప్పుడు మనిషికి మధుమేహం వస్తుంది. గ్లూకోజ్ మన శరీరానికి శక్తి ప్రధాన వనరుగా పరిగణిం చబడుతుంది. శరీరం గ్లూకోజ్‌ని తయారు చేయగలదు. ఇన్సులిన్ అనేది ప్యాంక్రియాస్ ఉత్పత్తి చేసే హార్మోన్. ఇది గ్లూకోజ్ కణాలలోకి ప్రవేశించడానికి సహాయపడుతుంది. మధుమేహం బాధితుల్లో శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు..లేదంటే ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించదు. అటువంటి పరిస్థితిలో గ్లూకోజ్ రక్తంలో పేరుకుపోతుంది. కణాలకు చేరుకోలేకపోతుంది. మధుమేహం మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది మూత్రపిండాలు, నాడీ వ్యవస్థ, గుండె ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. మధుమేహాన్ని నియంత్రించడానికి, నిపుణులు ఆరోగ్యకరమైన జీవనశైలిని, మంచి ఆహారాన్ని సిఫార్సు చేస్తారు. మధుమేహాన్ని నియంత్రించడంలో ఆలివ్ ఆయిల్ ఎంత ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకుందాం మధుమేహాన్ని నియంత్రించడానికి ఆలివ్ ఆయిల్ ప్రయోజనాలు: ఆలివ్ ఆయిల్ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది దయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2దయాబెటిస్ రోగులకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది. ఆలివ్ నూనెలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. ఆలివ్ ఆయిల్ యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. అధిక చక్కెర కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో, యాంటీఆక్సిడెంట్లు దాని స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి.ఇదిడయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతే కాదు మధుమేహం వల్ల శరీరంలో చాలా సార్లు వాపు వస్తుంది. ఆలివ్ ఆయిల్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి. 1టేబుల్ స్పూన్ ఆలివ్ నూనెలో 14 గ్రాముల మొత్తం కొవ్వు ఉంటుంది. కానీ ఫైబర్, చక్కెర ఉండదు. ఇది విటమిన్లు మంచి మూలం. ఆలివ్ నూనెలో ఫైటోస్టెరాల్స్ ఉంటాయి.ఇదిగుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇదిమన ఆహారం నుండి కొలెస్ట్రాల్ శోషణను నిరోధిస్తుంది. గుండె జబ్బులతో సంబంధం ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గిస్తుంది. మీరు ఒక రోజులో ఎంత తింటారు అనేది ముఖ్యం. మీరు రోజుకు 3 నుండి 4 టీస్పూన్ల ఆలివ్ నూనెను మాత్రమే తీసుకోవాలి. ఆలివ్ ఆయిల్ ఇతర ప్రయోజనాలు..ఆలివ్ ఆయిల్ మంటను తగ్గిస్తుంది. ఆలివ్ నూనె ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆలివ్ ఆయిల్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆలివ్ నూనె రక్తపోటును తగ్గిస్తుంది.

గుండెకు మేలు చేసే ఉల్లి కాడలు..

రక్తప్రసరణ సజావుగా సాగాలంటే వీటిని తినాల్సిందే

ఉల్లిపాయలో అనేక సుగుగుణాలు ఉంటాయి. అందుకే ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదనే నానుడి ప్రజాజీవనంలో స్థిరపడి పోయింది. ఉల్లిపాయలే కాదు ఉల్లి కాడలు కూడా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రతి మార్కెట్‌లో ఉల్లి కాడలు తక్కువ ధరకే లభ్యమవుతుంటాయి. ఉల్లి కాడలను ఇతర కూరగాయలతో కూడా జోడించి వంటలు చేయొచ్చు. ఆకర్షణీయంగా కనిపించడమేకాకుండా రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం..ఉల్లి కాడలు హృద్రోగులకు, వృద్ధులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉల్లి కాడల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీన్ని కూరలో వేసుకుని తింటే గుండె జబ్బులు తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలాగే ఉల్లి కాడల్లో ఉండే క్వెర్సెటిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ యాంటీఆక్సిడెంట్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. అలాగే గుండె జబ్బుల వంటి తీవ్రమైన సమస్యల నుంచి ఉపశమనం పొందుతుంది. ఇందులో విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ ధమనులను ఆరోగ్యంగా ఉంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఉల్లి కాడలను తినడం వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అంటే, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే, దానిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో అధికంగా సల్ఫర్ ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీర నొప్పిని తగ్గిస్తాయి. నిత్యం ఉల్లి కాడలను ఆహారంలో భాగంగా తీసుకుంటే శరీరంలో రక్తప్రసరణ సజావుగా జరుగుతుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

అంత డేంజరా..? ఫ్రిజ్‌లో పెట్టిన పుచ్చకాయ తింటే.. శరీరంలో ఏమవుతుందంటే..!

సమ్మర్ సీజన్ మొదలైంది. ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10దాటిందంటే.. సూర్యుడు ప్రతాపం మొదలవుతుంది. ఇంట్లోంచి బయటకు అడుగు పెట్టామంటే.. చాలు ఉక్కపోత చెమట పట్టడం సహజం. బయటకు వెళ్లాక బట్టలన్నీ చెమటతో తడిసిపోతున్నాయి. మన శరీరం నుండి పోషకాలు కోల్పోవడమే దీనికి కారణం. అయితే దీన్ని బ్యాలెన్స్ చేసేందుకు చాలామంది వేసవిలో పుచ్చకాయ ఎక్కువగా తింటుంటారు. పుచ్చకాయలో లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, అమినో యాసిడ్స్ అధికంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కూడా ఈ పండు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో క్యాలరీలు చాలా తక్కువ కాబట్టి, ఈ పండును తీసుకోవడం వల్ల మన పొట్ట ఎక్కువ సమయం నిండుగా ఉంటుంది. ఈ పండు వేసవిలో ఎండ వేడిమి నుండి మన శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అలాగే ఇందులో 92శాతం నీరు ఉంటుంది. కాబట్టి ఇది మన శరీరానికి ఎక్కువ వాటర్ కంటెంట్ అందిస్తుంది. తాజా పుచ్చకాయలో సిట్రులిన్ అనే ముఖ్యమైన అమైనో ఆమ్లం ఉంటుంది. ఈ సిట్రులైన్ నైట్రిక్ ఆక్సైడ్ 6 ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా రక్తపోటు అదుపులో ఉంటుంది. పుచ్చకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా, పుచ్చకాయ శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రిస్తుంది. డైటింగ్ చేసేవారికి కూడా పుచ్చకాయ చాలా మంచిది. కానీ కొందరు పుచ్చకాయను రిఫ్రిజిరేటర్ లో ఉంచి తింటారు. కానీ ఇలా చేయడం వల్ల పోషక విలువలు తగ్గుతాయని మీకు తెలుసా..సాధారణంగా కొంతమంది మార్కెట్ నుండి పండ్లను కొనుగోలు చేసి ఇంటికి తెచ్చిన తర్వాత వాటిని ఫ్రిజ్‌లో ఉంచుతారు. అయితే పండ్లను కోసి ఫ్రిజ్‌లో ఉంచే అలవాటు ఉంటే మాత్రం వెంటనే దానిని వదిలేయండి. ముఖ్యంగా పుచ్చకాయను ఫ్రిజ్‌లో పొరపాటున కూడా పెట్టకూడదు. పుచ్చకాయను రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం కంటే గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మంచిదని పరిశోధనలు చెబుతున్నాయి. ఎంత ఎండలోనైనా పుచ్చకాయ చాలా చల్లగా ఉంటుంది. తినడానికి రుచికరమైనది. కానీ కట్ చేసిన పుచ్చకాయను ఫ్రిజ్ లో ఉంచితే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. సాధారణంగా కోసిన పుచ్చకాయపై బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం.

నేలపై పడుకుంటే ఇన్ని లాభాలా..? తెలిస్తే బెడ్‌కు గుడ్ బై చెప్పేస్తారు..!

కాలం మారింది.. దాంతో పాటుగానే ప్రజల జీవన విధానాలు మారిపోతున్నాయి. సౌకర్యాల విషయానికి వస్తే చాలా మంది ప్రజలు లగ్జరీ లైఫ్ కోసం పరుగులు పెడుతున్నారు.కానీ నేటికీ నేలపై పడుకునే పాత సంప్రదాయం ఇప్పటికీ సరైనదని మరోసారి నిరూపించబడింది ఈ ఆధునిక యుగంలో అందరూ మంచాలు, సుతిమెత్తటి బెడ్‌లను వాడుతున్నారు. కానీ, అలాంటి మంచాన్ని వదిలి నేలపై పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా..? ఆ లాభాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నేలపై పడుకోవడం వల్ల కలిగే అసంఖ్యాక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేల మీద పడుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం: మనస్తత్వవేత్తలు నేలపై పడుకోవడం వల్ల శరీరం రిలాక్సేషన్, నేలతో అనుబంధం ఏర్పడుతుందని అంటున్నారు. నేలపై పడుకోవడం వల్ల శరీర భంగిమ సరైన రీతిలో ఉంటుంది. అదే బెడ్‌పై పడుకున్నప్పుడు మనం నిద్రించే సమయంలో కుంగి ఉంటాయి. ఇది అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక నిటారుగా ఉంటుంది. మనం నేలపై పడుకున్నప్పుడు మన శరీరం పూర్తిగా రిలాక్స్ అవుతుంది. మనం పూర్తి విశ్రాంతి తీసుకుంటాము. ఇది వెన్నునొప్పిని తగ్గిస్తుంది. వెన్నెముకపై ఒత్తిడి తగ్గించుకునేందుకు పిల్లోను వాడుకోవచ్చు. నడుము భాగంలో పలుచని పిల్లోను పెట్టుకుని నిద్రించాలన్నది వైద్యుల సూచన. నేలపై పడుకోవడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలు: నేలపై పడుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన సహజమైన విశ్రాంతి లభిస్తుంది. ఇది మన వీపును నిటారుగా ఉంచుతుంది. కండరాలను రిలాక్స్ చేస్తుంది. మీరు ఫ్లాట్ ఫ్లోర్‌లో పడుకున్నప్పుడు, మీ మనస్సులోని ఆందోళనలు కూడా తగ్గుతాయి. నేటి బీజీ లైఫ్ అత్యధిక ఒత్తిడితో కూడిన యుగంలో నేలపై నిద్రపోవడం మనల్ని ప్రకృతికి దగ్గర చేస్తుంది. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మనం మరింత సమతుల్యత, ప్రశాంతతను పొందవచ్చు. నేలపై పడుకోవడం వల్ల మంచి నిద్రపడుతుంది. అదే విధంగా నిద్రలో సహజ శరీర కదలిక ఉంటుంది. పరుపులు, దిండ్ల ఒత్తిడి ఉండదు. మంచి రక్త ప్రసరణ ఉంటుంది. వేసవిలో నేలపై పడుకోవడం వల్ల శరీరానికి కాస్త చల్లగా అనిపిస్తుంది. నేల చల్లదనానికి, శరీర ఉష్ణోగ్రత నెమ్మదిగా తగ్గిపోతుంది. దీనివల్ల మరింత గాఢంగా నిద్ర పోవచ్చు. అంతేకాదు, చాలా మంది ఆఫీసు, ఇంటి పనితో అలసిపోతుంటారు. బాడీ పెయిన్స్ తో బాధ పడుతుంటారు. ఆ పెయిన్స్ ఉన్న వారు బెడ్ కి గుడ్ బై చెప్పి నేల మీద పడుకోవడం అలవాటు చేసుకోండి. ఆ హాయిని మీరు ఆస్వాదిస్తారు.

స్పోర్ట్స్

శ్రేయస్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై గంగూలీ తీవ్ర విమర్శలు

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు.ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్

లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు. భారత టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురేల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు. గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది.నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు. టీమిండియా : శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

చలరేగిన దక్షిణాఫ్రికా బౌలర్లు

4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా

దక్షిణాఫ్రికా జట్టు 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను అద్భుతంగా ప్రారంభించింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం, జూన్ 11న ఫైనల్ మ్యాచ్‌లో ఉదయం సెషన్‌లోనే ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు ఔటయ్యారు. సఫారీ పేసర్లు మార్కో జాన్సన్, కగిసో రబాడ బంతులకు ఆసీస్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఆస్ట్రేలియా తొలి సెషన్లోనే నలుగురు స్టార్ బ్యాటర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఆస్ట్రేలియా ప్రస్తుతం లంచ్ సమయానికి 67/4 స్కోరుతో ఉంది. లంచ్ అనంతరం మొదటి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్లు ఆస్ట్రేలియా టాపార్డర్ ను సఫారీ పేసర్లు ఓ ఆటాడుకున్నారు. మొదట ఉస్మాన్ ఖవాజా (0) డకౌట్ అయ్యాడు. 20 బంతులాడిన ఖవాజా సఫారీ పేసర్ రబాడ బౌలింగ్ లో ఔటయ్యాడు. వన్ డౌన్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (4)ను సైతం రబాడ పెవిలియన్ బాట పట్టించాడు. మార్నస్ లాబుషేన్ (17), స్టీవ్ స్మిత్ ఆసీస్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మార్కో జాన్సన్ బౌలింగ్ లో లబుషేన్ ఆడిన బంతిని కీపర్ వీరిన్నే అదుకోవడంతో నిరాశగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికాకు తలనొప్పిగా మారతాడనుకున్న ట్రావిస్ హెడ్ (11) ను సైతం జాన్సన్ ఔట్ చేశాడు. హెడ్ ఆడిన బంతిని కీపర్ క్యాచ్ అందుకోవడంతో ఆసీస్ 4వ వికెట్ సైతం కోల్పోయింది. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 23.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. క్రీజులో స్టీవ్ స్మిత్ (37), వెబ్‌స్టర్ (0) ఉన్నారు.

ఆర్సీబీ ఫ్రాంచైజీలో వాటాను అమ్ముతారని జోరుగా ప్రచారం

వార్తలపై బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ ఆరా..

తమ ఫ్రాంచైజీని అమ్మేస్తురంటూ వస్తున్న ఊహాగానాలపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్మెంట్ స్పందించింది. తాజాగా బీఎస్సీ స్టాక్ ఎక్సచేంజీకి రాసిన లేఖలో దీనిపై స్పష్టత నిచ్చింది. నిజానికి ఇటీవల ఆర్సీబీ ఫ్రాంచైజీ టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఈనెల 3న తొలి టైటిల్ గెలిచి, 18 ఏళ్ల కలను సాకరం చేసుకున్న ఈ జట్టుకు ఆ తర్వాత రోజే షాక్ ఎదురైంది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పరిసరాలలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. అలాగే ఈ దుర్ఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక ప్రభుత్వం ఫ్రాంచైజీ అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏపై కూడా కేసులు నమోదు చేసి పలు అరెస్టులు చేసింది. ఈ నేపథ్యలో ఫ్రాంచైజీలో వాటాను అమ్మడానికి మేనేజ్మెంట్ సిద్ధమైందనే వార్తలు హల్చల్ చేశాయి. ఇన్నాళ్లు అందని ద్రాక్షలా ఉన్న టైటిల్ దక్కడంతోపాటు వివాదాల నుంచి బయట పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా ఆర్సీబీ మేనేజ్మెంట్ దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది. ఇక ఆర్సీబీ అమ్మకం వార్తలతో ఆర్సీబీ యాజమాన్యానికి చెందని కంపెనీల షేరు మూడు శాతం ఎగబాకింది. దీంతో రంగంలోకి దిగిన బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ అమ్మకానిపై వివరణ కోరింది. దీనికి జవాబిచ్చిన యాజమాన్యం.. తమకు ఇప్పట్లో ఆర్సీబీని అమ్మే ఉద్దేశం లేదని, ఇవన్నీ పుకార్లేనని స్పష్టం చేసింది. దీంతో ఆర్సీబీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఐపీఎల్‌ను ప్రారంభ ఎనిమిది జట్లలో ఆర్‌సీబీ ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్సీబీ యాజమాని అయిన యునైటెడ్ స్పిరిట్స్‌ను విజయ్ మాల్యా సొంతం చేసుకున్నారు. యునైటెడ్ స్పిరిట్స్‌ను బ్రిటిష్‌కు చెందిన డియాజియో కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆర్‌సీబీ యాజమాన్యం డియాజియోకు వెళ్లింది.

మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో స్మృతి మంధాన

తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, %×జజ% మహిళల %ాణ×% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689 రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్ట్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్-బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది.ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె %×జజ% మహిళల %ాణ×% బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది.ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్డ్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఆర్సీబీ గెలుపు వీడియోను ఎందుకు తొలగించారు?

విజయ్ మాల్యా కొడుకు ఆగ్రహం

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. రజత్ పాటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ జట్టు ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి టైటిల్ సాధించింది. తొలి సీజన్ నుంచి ఆర్సీబీ తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీకి కూడా ఇది తొలి ఐపీఎల్ ట్రోఫీ. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. ఆర్సీబీ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా కూడా ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అయితే ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. ఆర్సీబీ విజయం తర్వాత సిద్ధార్థ్ మాల్యా మ్యాచ్ చివరి క్షణాలకు సంబంధించిన కొన్ని వీడియోలను షేర్ చేశారు. ఆ వీడియోలో ఆయన టీవీ చూస్తున్నాడు. చివరి బంతి తర్వాత ఆర్సీబీ జట్టు గెలిచిన వెంటనే విజయ్ మాల్యా ఆనందంతో ఏడవడం ప్రారంభించారు. ఆయన కన్నీళ్లు ఆగడం లేదు. అయితే ఇన్‌స్టాగ్రామ్ ఆ వీడియోను తొలగించడమే కాకుండా.. సిద్ధార్థ్ మాల్యా ఖాతాపై కొన్ని రోజుల పాటు తన ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధం విధించింది.సిద్ధార్థ్ మాల్యా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాపై నిషేధం తొలగిపోగానే.. ఆయన ఒక వీడియో షేర్ చేస్తూ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. "ఆర్‌సీబీ విజయం తర్వాత నేను ఒక భావోద్వేగ వీడియోను షేర్ చేశాను. చాలా మంది దానిని ఇష్టపడ్డారు. కానీ ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. నన్ను ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధించింది. అందులో కాపీరైట్ విధానాన్ని ఉల్లంఘించారని ఆరోపించింది. అయితే అందులో కేవలం బ్యాక్‌గ్రౌండ్‌లో మ్యాచ్ దృశ్యాలు మాత్రమే ఉన్నాయి. ఇది పూర్తిగా అసంబద్ధం." అని సిద్ధార్థ్ మాల్యా అన్నారు.బీసీసీఐ, ఐపీఎల్ ఈ చారిత్రక క్షణాన్ని తన నుంచి లాగేసుకున్నాయని సిద్ధార్థ్ మాల్యా ఆరోపించారు. సిద్ధార్థ్ తొలి సీజన్‌లలో ఆర్‌సీబీకి మద్దతుగా ప్రతి మ్యాచ్‌కీ స్టేడియానికి వచ్చేవారు. కానీ బ్యాంక్ కుంభకోణం ఆరోపణల తర్వాత విజయ్ మాల్యా తన కుటుంబంతో సహా భారతదేశం విడిచి పారిపోయారు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు విజయ్ మాల్యా ఆర్‌సీబీ జట్టు యజమానిగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఈ జట్టు యజమాన్యంలో ఆయనకు ఎటువంటి వాటా లేదు. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను గెలుచుకుంది.

ప్రాక్టీస్ సెషన్‌లో స్టేడియం పైకప్పునే బద్దలు కొట్టేశాడు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025)లో సూపర్ ఫ్లాప్ అయిన తర్వాత, భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. జూన్ 20న ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు ముందు భారత సీనియర్ జట్టు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. ఈ సమయంలో, పంత్ సిక్స్ కొట్టడంతో స్టేడియం పైకప్పు దెబ్బతింది. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో ఖాతా నుండి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, వాషింగ్టన్ సుందర్ బంతిని నెట్స్‌లో రిషబ్ పంత్ భారీ షాట్ ఆడగా.. అది కాస్తా స్టేడియం పైకప్పును తాకింది. దాంతో స్టేడియం పైకప్పు విరిగిపోయినట్లు చూడవచ్చు. ఐపీఎల్ 2025లో లక్నో సూపర్‌జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత, పంత్ సీజన్ అంతా ఫామ్‌లో లేడు, చివరికి ఎటువంటి ప్రాముఖ్యత లేని మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అతని జట్టు ఆ మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. అయినప్పటికీ, %దీజజ×% అతనికి భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించింది. భారత క్రికెట్ జట్టు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియో పోస్ట్ చేయబడింది. దీనిలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాతో సహా చాలా మంది ఆటగాళ్ళు యాక్షన్‌లో కనిపిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా కోచింగ్ సిబ్బంది కూడా ఆటగాళ్లతో మాట్లాడుతూ నెట్స్‌లో చెమటలు పడుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గిల్, పంత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా, సిరాజ్ మరియు బుమ్రా బౌలింగ్ చేస్తున్నారు. ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ నాయకత్వంలో జట్టు ఫీల్డింగ్ కూడా ప్రాక్టీస్ చేసింది. ఒక వీడియో ప్రకారం, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రధాన భాగం బుమ్రా మరియు కెప్టెన్ గిల్ మధ్య జరిగిన ముఖాముఖి పోరాటం. గిల్ బుమ్రా బంతులను వదిలేయడం లేదా ఇబ్బంది పడటం కనిపించింది.



విశ్వజి

కాఫీ ,టీ... ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?

ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ఉదయం లేవగానే కావాల్సింది ఒక కప్పు వేడివేడి పానీయం. కొందరు కాఫీ లేకుండా రోజు మొదలుపెట్టలేరు, మరికొందరు టీ తో రోజుకు శ్రీకారం చుడతారు. అయితే, ఈ రెండు పానీయాల్లో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది? ఈ ప్రశ్న తరచుగా చర్చకు వస్తుంది. రెండింటికీ వాటివైన ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు, కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని లోతుగా పరిశీలిద్దాం. కాఫీ: కెఫిన్ ఏకాగ్రతను పెంచి, అలసటను తగ్గిస్తుంది. వ్యాయామం చేసే ముందు కాఫీ తాగడం వల్ల శారీరక పనితీరు మెరుగుపడుతుంది.కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్ వ్యాధి, లివర్ వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝఎ% "మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా? కారణాలు, లక్షణాలు, నివారణలు ఇవే!" పరిమితులు: సాయంత్రం వేళల్లో లేదా నిద్రకు ముందు కాఫీ తాగితే నిద్రకు భంగం కలగవచ్చు.అధిక కెఫిన్ ఆందోళన, గుండె దడకు కారణం కావచ్చు. కొంతమందికి కాఫీ వల్ల ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. టీ: టీలో ముఖ్యంగా గ్రీన్ టీ, బ్లాక్ టీలలో ఫ్లేవనాయిడ్లు, కేటెచిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. థియానిన్ ఒత్తిడిని తగ్గించి, మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచి ప్రశాంతతను కలిగిస్తుంది. టీ క్రమం తప్పకుండా తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. టీలోని కొన్ని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పరిమితులు: భోజనంతో పాటు టీ తాగితే శరీరంలో ఐరన్ శోషణకు ఆటంకం కలగవచ్చు. తక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ, కొంతమందికి టీలోని కెఫిన్ కూడా నిద్రలేమికి కారణం కావచ్చు. మరి ఏది మంచిది? నిజానికి, ఏది "మంచిది" అనేది మీ వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాలు, సున్నితత్వంపై ఆధారపడి ఉంటుంది.మీరు తక్షణ ఉత్సాహం, ఏకాగ్రత కోరుకుంటే, కాఫీ మంచి ఎంపిక.మీరు ప్రశాంతత, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు, తక్కువ కెఫిన్ కోరుకుంటే, టీ ఉత్తమమైనది. చివరి మాట: రెండూ కూడా మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రయోజనకరమైనవే. చక్కెర, క్రీములు లేదా పాలు ఎక్కువగా కలపకుండా ఉండటం ముఖ్యం, ఎందుకంటే ఇవి వాటి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చు. మీ ఆరోగ్య అవసరాలు, రుచి ప్రాధాన్యతలను బట్టి మీ రోజువారీ పానీయాన్ని ఎంచుకోండి. గుర్తుంచుకోండి, ఆరోగ్యం అనేది కేవలం ఒక పానీయంపై ఆధారపడి ఉండదు, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర కూడా అవసరం!

"గ్రీన్ టీ" తో సైడ్? ఎఫెక్ట్స్..!? వీరు దూరంగా ఉంటేనే మంచిది..!!

గ్రీన్ టీ. ఇది ఆరోగ్య కరమైనది అందరూ భావిస్తారు. రెగ్యులర్ గా తీసుకునే వారు ఉన్నారు. గ్రీన్ టీ తో మంచి ఎంత ఉందో.. కొందరికి అంత సమస్యలు ఖాయమని తాజా పరిశోధనల ద్వారా వెల్లడి అవుతోంది. అధి కంగా తీసుకోవటం నష్టం చేస్తుందని గుర్తిం చారు. అందులో మందులు తీసుకునే వారు.. కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారు ఈ గ్రీన్ టీని పరిమితంగా తీసుకోవటం మంచింది. మితంగా తీసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తూ మెలబాలిజం మెరుగు చేస్తుంది. అయితే, అధికంగా తీసుకుంటే మాత్రం ప్రతికూల ప్రభావాలు తప్పవు. గ్రీన్ టీ లో ఔషధ గుణాలు ఉన్నాయనే నమ్మకం ఉంది. అనేక మంది గ్రీన్ టీని ఎక్కువగా వినియో గిస్తూ ఉంటారు. అయితే, ఎక్కువగా గ్రీన్ టీ తీసుకోవటం ద్వారా నిద్రలేమి.. తల నొప్పుల సమస్య లు వస్తాయని చెబుతున్నారు. పరిమితంగా తీసుకున్న వారిలో సమస్యలను తక్కువగా గుర్తించిన ట్లు వెల్లడించారు. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకునే వారికి సమస్యలు దూరంగా ఉంటా యని పరిశోధకులు వెల్లడించారు. అధిక మోతాదులో తీసుకున్నప్పుడు కాలేయానికి నష్టం కలిగే అవకాశం ఉందని పలు పరిశోధనలో తేలింది. ఇందులో ఉండే కాటెచిన్స్ హెపాటోటాక్సిసిటీకి కారణమవుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పేర్కొంది. %ూశ్రీంశీ =ఝఎ% "ఆ ఒక్క కారణంతోనే పాక్ తో సీజ్ ఫైర్.. ! అమెరికా వెబ్ సైట్ తో జైశంకర్..!" దీని కారణంగా కాలేయ సమస్యలు ఉన్నవారు గ్రీన్ టీ పరిమితంగా తీసుకోవాలని.. వైద్యుల సలహా మేరకే నడుచుకోవటం మంచింది. గ్రీన్ టీలో ఉండే టానిన్లు శరీరంలో యాసిడ్ స్థాయిలను పెంచ టంతో వికారం, మలబద్ధకం, కడుపులో అసౌకర్యం, రక్తపోటు పెరగడం లాంటి సమస్యలు రావొచ్చని నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ అధ్యయన నివేదికలో వెల్లడైంది. గ్రీన్ టీ అనేది ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తుందని, దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఐరన్ లోపం రావడంతో పాటు అనీమియాకు దారితీస్తుందని పేర్కొంది. బోలు ఎముకల వ్యాధి ఉన్నవారు గ్రీన్ టీకి దూరంగా ఉండే మంచిదని సూచిస్తు న్నారు. గర్భవతులు గ్రీన్ టీ తాగే ముందు సంబంధిత డాక్టర్లను సంప్రదించడం మంచిదని పేర్కొన్నారు.

ఫేస్ క్రీములు అవసరం లేదు, ఈ నీళ్లు ఉంటే చాలు.. మిలమిలా మెరిసిపోతారు అంతే!



చాలా మందికి మండే ఎండలో అందంగా కనిపించాలనే కోరిక ఉంటుంది. అందుకోసం చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. క్రీములు అని, పేస్ ప్యాక్ అని ఏదేదో ప్రయత్నిస్తుంటారు. కానీ అవేమి సరైన ఫలితాలు ఇవ్వక అందరూ నిరాశకు గురవుతుంటారు. అయితే ఎవరైతే అందం మీద ఎక్కువగా ఆశ ఉంటుందో, అందంగా కనిపించాలనే కోరిక ఉంటుందో వారు రోజ్ వాటర్ వినియోగిస్తే చాలా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ రోజ్ వాటర్ వలన ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి? దానిని ఎలా ఉపయోగించాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. టోనర్: రోజ్ వాటర్ ఒక అద్భుతమైన టోనర్. ఇది చర్మ రంధ్రాలను శు భ్రపరచడానికి, చర్మం %జూఎ% స్థాయిని సమతుల్యం చేయడానికి, చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. సైలైంట్ హర్ట్ ఎటాక్..నొప్పి లేకుండానే చంపేస్తది..మీ గుండె భద్రమో కాదో ఇలా తెలుసుకోండి మాయిశ్చరైజర్: రోజ్ వాటర్ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది పొడి చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎప్పుడూ తాజాగా, తేమగా కనిపిస్తూ ఉంటుంది. మొటిమలు మరియు మచ్చలు: రోజ్ వాటర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపు: రోజ్ వాటర్ కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. సన్ బర్న్ మరియు చర్మం చికాకు: రోజ్ వాటర్ సన్ బర్న్, చర్మం చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సంరక్షణ కోసం జుట్టు కండీషనర్: రోజ్ వాటర్ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చుండ్రు నివారణ: రోజ్ వాటర్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రును తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు పెరుగుదల: రోజ్ వాటర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఇడ్లీ,దోశ కాదు..మన పూర్వీకులు పొద్దున్నే తిన్నది ఇదే..కొండలను ఢీకొట్టే శక్తి..ఎలా చేసుకోవాలంటే 00:00 రోజ్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. తలనొప్పి ఉపశమనం: రోజ్ వాటర్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరచడం: రోజ్ వాటర్ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడం: రోజ్ వాటర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

మార్కెట్

ఈవీల ఉత్పత్తికి బ్రేక్!

చైనా నుంచి ఆగిన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్

న్యూఢిల్లీ : సెమీకండక్టర్ సంక్షో భం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న దేశీయ ఆటో పరిశ్రమను మరో ఉపద్రవం ముంచెత్తబోతున్నాదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. తమ దేశంలో లభించే అరుదైన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో ప్రపంచవ్యాప్తంగా వీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తాజా పరిణామంతో వాహన ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపి భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈవీ విస్తరణ లక్ష్యాలను దెబ్బపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ ఆటోమోటివ్ తయారీదారులు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహన ఉత్పత్తిలో నిమగ్నమైన వారు అరుదైన భూ అయస్కాంతాల కొరత కారణంగా ఈ ఏడాది జూలై నాటికి తమ ఈవీ వాహనాల ఉత్పత్తిని నిలిపివేయక తప్పదని పరిశ్రమ వర్గాలు సూచించాయి.

ఏమిటీ అరుదైన భూ అయస్కాంతం?

అధునాతన వాహనాలు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహనాలు, హైబ్రిడ్‌లకు అరుదైన భూ అయస్కాంతాలు అత్యంత అవసరం. ఎలక్ట్రిక్ మోటర్లు, బ్రేకింగ్ సిస్టమ్, పవర్ స్టీరింగ్, సమర్థవంతంగా పనిచేయడం కోసం బలమైన ఆయస్కాంత శక్తిపై ఆధారపడే ఇతర సిస్టమ్‌లకు ఈ భూ ఆయస్కాంతం తప్పనిసరి. ప్రస్తుతం ప్రపంచ దేశాలకు 90 శాతానికి పైగా చైనా నుంచే ఇవి సరఫరా అవుతున్నాయి. కొన్ని అరుదైన మిశ్రమ లోహాలు, శాశ్వత ఆయస్కాంతాల ఎగుమతిపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా కఠిన నిబంధనలు విధించింది. జాతీయ భద్రతా ఆందోళనల కారణంగా ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు ప్రతిస్పందనగా ఈ చర్య తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.

రూ.3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?

ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేటును తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.

దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు

యూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యాపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.

చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం.. సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు

ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన

మా హయాంలో రైతులకు స్వర్ణయుగం

రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం

పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్

కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం

ఒంగోలు : రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోదీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా

కృష్ణా తీరంలో ఉత్సాహంగా సాగిన ప్రదర్శనలు

వాటర్ క్రాఫ్టులపై వేయిమంది యోగాసనాలు

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని చిన్ని

విజయవాడ : తొలి జాము నుంచి చిరు జల్లులు సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. బుధవారం ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు- సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు- వంటి 201 వాటర్ క్రాఫ్టులపై వెయ్యిమంది, నదీ తీర ప్రాంతంలో ఏర్పాటు-చేసిన పచ్చని తివాచీలపై మరో వెయ్యి మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హనీఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు- ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీ-ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎంలకు సర్టిఫికెట్ అందించారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హనీఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు- పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు- షరీఫ్ హనీఫ్ తెలిపారు. విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణలో ముందున్న ఎన్‌టీఆర్ జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచ రికార్డు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అమరావతి బోటింగ్ క్లబ్, ఏపీటీడీసీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, ఈషా ఫౌండేషన్, టూరిజం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచారరావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి సర్కార్

ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత

అనకాపల్లి : రైతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు

రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి

వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి

జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు

విజయవాడ : వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

కూటమి సర్కార్ ఏడాది పాలన

ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

న్యూఢిల్లీ : వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

జగన్ పర్యటనపై మహిళల నిరసన

మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

ఒంగోలు : ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

హైదరాబాద్ : హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.

ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.

కుబేర నుంచి డుండుం పాట విడుదల

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'. ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు-కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా -టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము'అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్

ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దింపుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com